# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 200 (కాంప్లిమెంటరీ కాపీ) 28-4 - 2024 పేజీలు : 14

Digital Edition





## ఎస్సీ, ఎస్టీ, బీసీలపై సర్జికల్ స్ట్రైక్

- రిజర్వేషన్ల రహిత భారత్ కోసం బీజేపీ ప్రయత్నం
- కార్పొరేట్లకు కట్టుబానిసలుగా మార్చే కుట్ర
- ఓబీసీ లెక్కలు చారిత్రాత్మక అవసరం
- బీజేపీ వికృత క్రీడలో భాగమే 400 సీట్లు
- రిజర్వేషన్ల రద్దుపై మోడీ, అమిత్‌షా ఎందుకు స్పందించరు?
- కాంగ్రెస్ ఆస్తులు గుంజుకుం టుందంటూ దుష్ప్రచారం
- భార్య ఆస్తిని కూడా భర్త వాడుకునే అవకాశం లేదు
- బీజేపీ రిజర్వేషన్ల రద్దుపై బీఆర్ఎస్ వైఖరేంటో కేసీఆర్ చెప్పాలి
- రిజర్వేషన్లు కావాలంటే కాంగ్రెస్‌కు ఓటేయండి
- వాటిని రద్దు చేయాలంటే బీజేపీకి ఓటేయండి : సీఎం రేవంత్‌రెడ్డి

–హైదరాబాద్:

రిజర్వేషన్ల రహిత భారత్ కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలపై ఆ పార్టీ సర్జికల్ స్ట్రైక్ చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా వారిని కార్పొరేట్లకు కట్టుబానిసలుగా మార్చబోతున్నదని హెచ్చరించారు. ఓబీసీ జనాభా లెక్కిస్తామంటేనే బీజేపీ భయపడుతో ందన్నారు. ఈవిషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ వస్తే ఆస్తులు గుంజుకుంటుందనీ, పుస్తెల తాళ్లు కూడా లాగేసుకుంటుందంటూ దుష్ప్రచారం చేస్తున్నదని విమర్శించారు. భార్య ఆస్థిని భర్త వాడుకునే అవకాశం లేదని న్యాయశాస్త్రాలు చెబుతున్నాయని చెప్పారు. వివరాలు 2లో



## సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ(ఎం) నేతల భేటీ

హైదరాబాద్:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం భేటీ అయ్యింది. ఈ సమావేశంలో సీఎంతోపాటు మంత్రి కొండా సురేఖ, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొన్నారు. వివరాలు 2లో




## కరెంట్ కోతలు బాధాకరం

- రైతులను, కార్మికులను ముంచిన కాంగ్రెస్
- బతుకుల్ని ఆగం చేసిన బీజేపీని బలపరచొద్దు
- నవోదయ పాఠశాల కోసం మోడీకి 100 ఉత్తరాలు రాసినా ప్రధాని స్పందించలేదు : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

–మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

"తెలంగాణ ప్రజల బతుకులను ఆగం చేసిన మోడీకి ఓటేసి బీజేపీ ప్రభుత్వాన్ని బలపరచొద్దు.. చట్ట ప్రకారం ప్రతి జిల్లాకూ నవోదయ పాఠశాల రావాల్సి ఉండగా విద్యా కేంద్రాల కోసం 100 ఉత్తరాలు రాసినా ప్రధాని మోడీ స్పందించలేదు. మత ప్రాతిపదికన పరిపాలన కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలి. వివరాలు 2లో

## ఎస్సీ, ఎస్టీ, బీసీలపై సర్జికల్ స్ట్రైక్

రిజర్వేషన్ల రహిత భారత్ కోసం బీజేపీ ప్రయత్నం

- కార్పొరేట్లకు కట్టుబానిసలుగా మార్చే కుట్ర
- ఓబీసీ లెక్కలు చారిత్రాత్మక అవసరం
- బీజేపీ వికృత క్రీడలో భాగమే 400 సీట్లు
- రిజర్వేషన్ల రద్దుపై మోడీ, అమిత్‌షా ఎందుకు స్పందించరు?
- కాంగ్రెస్ ఆస్తులు గుంజుకుం టుందంటూ దుష్ప్రచారం
- భార్య ఆస్తిని కూడా భర్త వాడుకునే అవకాశం లేదు
- బీజేపీ రిజర్వేషన్ల రద్దుపై బీఆర్ఎస్ వైఖరేంటో కేసీఆర్ చెప్పాలి
- రిజర్వేషన్లు కావాలంటే కాంగ్రెస్‌కు ఓటేయండి
- వాటిని రద్దు చేయాలంటే బీజేపీకి ఓటేయండి : సీఎం రేవంత్‌రెడ్డి

–హైదరాబాద్:

రిజర్వేషన్ల రహిత భారత్ కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలపై ఆ పార్టీ సర్జికల్ స్ట్రైక్ చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా వారిని కార్పొరేట్లకు కట్టుబానిసలుగా మార్చబోతున్నదని హెచ్చరించారు. ఓబీసీ జనాభా లెక్కిస్తామంటేనే బీజేపీ భయపడుతోందన్నారు. ఈవిషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ వస్తే ఆస్తులు గుంజుకుంటుందనీ, పుస్తెల తాళ్లు కూడా లాగేసుకుంటుందంటూ దుష్ప్రచారం చేస్తున్నదని విమర్శించారు. భార్య ఆస్థిని భర్త వాడుకునే అవకాశం లేదని న్యాయశాస్త్రాలు చెబుతున్నాయని చెప్పారు. ఎవరి కష్టార్జితం వారిదేనన్నారు. రిజర్వేషన్ల రద్దు విషయంలో బీఆర్ఎస్ వైఖరేంటో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు సంపత్‌కుమార్, బెల్లయ్యనాయక్, రోహిన్‌రెడ్డి, సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్‌తో కలిసి సీఎం రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించిందే కాంగ్రెస్ అన్నారు. 1978లో ఓబీసీలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు బీపీ మండల్ కమిషన్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. బీపీ మండల్ కమిషన్ బీసీలకు 27శాతం ఇవ్వాలని సూచించిందన్నారు. ఆనాడు ఆర్ఎస్ఎస్ అనుకూల వర్గాలు ఈ రిజర్వేషన్లను వ్యతిరేకించాయని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు కూడా మండల్ కమిషన్ నివేదికను సమర్థించిందన్నారు. రిజర్వేషన్లు 50శాతానికి మించకుండా అమలు చేయాలని సూచించిందన్నారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ రాహుల్ గాంధీకి ప్రజల నుంచి విజ్ఞప్తులు వచ్చాయని తెలిపారు. బీసీ కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. కుల గణన ఎక్స్‌రే లాంటిదని రాహుల్ స్పష్టం చేశారు. దేశంలో రిజర్వేషన్లు లేకుండా చేయాలని బీజేపీ కంకణం కట్టుకుందని విమర్శించారు. 2025లోగా రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మోడీ, అమిత్ షా లకు ఆదానీ, అంబానీ తొడయ్యారని ఎద్దేవా చేశారు. దేశ మూలవాసులైన దళితులు, గిరిజనులు, ఓబీసీలపై సర్జికల్ స్ట్రైక్స్ చేస్తున్నారని తెలిపారు.

దేశం అత్యంత ప్రమాదకర పరిస్థితుల వైపు

దేశం అత్యంత ప్రమాదకర పరిస్థితుల వైపు వేగంగా ప్రయాణిస్తున్నదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుట్రలను తిప్పికొట్టేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్‌పై మోడీ, అమిత్ షా విష ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్ని తప్పుదోవ పట్టించి ఎన్నికల్లో 400 సీట్లు గెలవాలని వికృత రాజకీయ క్రీడకు తెర లేపారని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతాన్ని బీజేపీ అమలు చేయాలని చూస్తోందన్నారు. అందుకే 400 సీట్లు కోరుకుంటున్నారని తెలిపారు. 'ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్, యూనిఫామ్ సివిల్ కోడ్, సిటిజన్ అమెండ్‌మెంట్ యాక్ట్ వంటి వాటిని గత పదేండ్లుగా అమలు చేస్తున్నది' అని తెలిపారు. రిజర్వేషన్లు రద్దు చేసి దళితులు, గిరిజనులు, ఓబీసీలను కార్పొరేట్ల ముందు కట్టు బానిసలుగా నిలబెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఆనాటి ఈస్ట్ ఇండియా కంపెనీలా బీజేపీ వ్యవహరిస్తున్నదని తెలిపారు. జనాభా లెక్కిస్తేనే దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచే వీలుంటుందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయబోమనీ, రిజర్వేషన్లు పెంచుతామంటూ మోడీ, అమిత్‌షా ఎక్కడా మాట్లాడం లేదన్నారు. తమ ఆరోపణలపై ఎక్కడా స్పందించడంలేదన్నారు. బండి సంజరు, కిషన్ రెడ్డి మాత్రమే కాదు.. లెఫ్ట్ భావజాలం అని చెప్పుకునే ఈటల కూడా ఈ విషయంపై ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. వాళ్ల పార్టీ విధానమేంటో వారికి స్పష్టంగా తెలుసనన్నారు. అందుకే వారు మాట్లాడటంలేదన్నారు. తప్పించుకోవాలన్న ఆలోచనే తప్పు.. ఇది తప్పని అమిత్ షా, మోడీతో చెప్పిస్తామంటూ ఎందుకు చెప్పడంలేదని ప్రశ్నించారు.

కేసీఆర్ టార్గెట్ వంద రోజుల ప్రభుత్వమా? పదేండ్లుగా ప్రజలను దగా చేసిన బీజేపీయా?

కేసీఆర్ టార్గెట్ వంద రోజుల కాంగ్రెస్ ప్రభుత్వమా? పదేండ్లుగా ప్రజలను దగా చేసిన బీజేపీ ప్రభుత్వమా? చెప్పాలని రేవంత్ డిమాండ్ చేశారు. కేసీఆర్ అసలు ఈ విషయాన్నీ ప్రస్తావించడంలేదన్నారు. అమెరికా నుంచి అమలాపురం వరకు%ౌ%చంద్ర మండలం నుంచి చింతమడక వరకు కేసీఆర్ అన్నీ మాట్లాడుతున్నారనీ, కానీ బీజేపీ చేసే కుట్ర గురించి మాత్రం మాట్లాడటంలేదని విమర్శించారు. గతంలోనే కేసీఆర్ రాజ్యాంగాన్ని రద్దు చేసి మార్చేయాలన్నారని గుర్తుచేశారు. రిజర్వేషన్లు రద్దు చేయాలన్న బీజేపీ విధానంపై బీఆర్ఎస్ వైఖరేంటో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు రద్దు చేస్తే మీ కార్యాచరణేంటో చెప్పాలని కోరారు. 'వంద రోజుల మా ప్రభుత్వాన్ని దిగిపొమ్మంటూ బస్సుయాత్ర చేస్తున్నావు కదా%ౌ%రాజ్యాంగాన్ని దెబ్బతీసే మోడీపై నీ కార్యాచరణ ఎక్కడుంది? బిడ్డ బెయిల్ కోసం కేసీఆర్ బీజేపీతో ఒప్పందం చేసుకున్నారా? మల్కాజిగిరిలో బీజేపీ గెలుస్తుందంటూ మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాల్లారెడ్డి చెప్పడం ఇందుకు నిదర్శనం కాదా? నిజంగా బీజేపీతో వైరం ఉంటే మల్లారెడ్డిని పార్టీలో నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదు. బహిరంగంగా ప్రజల ముందు బీజేపీ గెలుస్తుందని చెప్పిన ఎమ్మెల్యేను కేటీఆర్ సమర్థించడం దేనికి సంకేతం?' అని ప్రశ్నించారు.

బీజేపీకి ఐదు సీట్లు బీఆర్ఎస్ తాకట్టు

లోక్‌సభ ఎన్నికల్లో ఐదు పార్లమెంట్ స్థానాలను బీజేపీకి బీఆర్ఎస్ తాకట్టు పెట్టిందని సీఎం రేవంత్ ఆరోపించారు. గతంలో తనను ఎంపీగా ఓడించేందుకు 31 సమావేశాలు పెట్టిన కేటీఆర్%ౌ% ఈ ఎన్నికల్లో ఇప్పటి వరకు కేవలం ఒక్క సమావేశం పెట్టారని గుర్తు చేశారు. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు వ్యతిరేకంగా కేటీఆర్ మాట్లాడలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్‌కు వ్యతిరేకంగా ఈటల మాట్లాడటం లేదన్నారు. పైగా భూములు అమ్మకుండా రుణమాఫీ చేయాలంటూ నాపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. 'ఏందయ్యా రాజేందర్%ౌ%నువ్వు ఏం మాట్లాడుతున్నావ్. కేసీఆర్, కేటీఆర్ భూములు అమ్మినప్పుడు రాజేందర్‌కు భూములు గుర్తు రాలేదా? కమిట్‌మెంట్‌తో మేం మాట్లాడుతుంటే, మాపై విమర్శలు చేస్తున్నారు. రైతులకు రుణమాఫీ చేయొద్దా? కేసీఆర్ చెప్పాలి. అమాయకంగానో, అత్యుత్సాహంతోనో మేడ్చల్ ఎమ్మెల్యే కుండ బద్దలు కొట్టారు. ఇక కేసీఆర్, కేటీఆర్ గుండు పగలగొట్టడమే మిగిలింది. కేసీఆర్‌కు ఇంత అసహనం ఎందుకు.అధికారం లేకపోతే ఊపిరి ఆగిపోతుందా? జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి సాక్షిగా మాట ఇస్తున్నా%ౌ% ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరుతాం. తెలంగాణ సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నా%ౌ% రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి. వద్దనుకుంటే బీజేపీకి ఓటేయండి' అని విజ్ఞప్తి చేశారు.

## కరెంట్ కోతలు బాధాకరం

రైతులను, కార్మికులను ముంచిన కాంగ్రెస్

- బతుకుల్ని ఆగం చేసిన బీజేపీని బలపరచొద్దు

–నవోదయ పాఠశాల కోసం మోడీకి 100 ఉత్తరాలు రాసినా ప్రధాని స్పందించలేదు : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్


–మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

"తెలంగాణ ప్రజల బతుకులను ఆగం చేసిన మోడీకి ఓటేసి బీజేపీ ప్రభుత్వాన్ని బలపరచొద్దు.. చట్ట ప్రకారం ప్రతి జిల్లాకూ నవోదయ పాఠశాల రావాల్సి ఉండగా విద్యా కేంద్రాల కోసం 100 ఉత్తరాలు రాసినా ప్రధాని మోడీ స్పందించలేదు. మత ప్రాతిపదికన పరిపాలన కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలి.. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డిని, నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్‌లో రోడ్‌షో అనంతరం జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలను ఆగం చేసిన బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటేస్తే పాలమూరు ప్రజల బతుకులు మరింత ఆగమైపోతాయని అన్నారు. పదేండ్లు దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి ఇచ్చిన ఒక్క హామీనీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని మోడీ అక్కరకురాని సుట్టంగా మారడని విమర్శించారు. సబ్‌కా వికాస్, డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా వికసిత భారత్‌తో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్లు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి మోసపోయి పట్టం గడితే రైతులను, కార్మికులను నిలువునా ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుకు పదిసార్లు విద్యుత్ అంతరాయం కలగడం చూస్తుంటే బాధేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు జరిగిన రైతు ఆత్మహత్యలు మళ్లీ పునరావృతం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాని మోడీకి.. బీఆర్ఎస్‌కు మధ్య జరుగుతున్న ధర్మ యుద్ధంలో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటేసి న్యాయం పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలు పార్లమెంటు ఎన్నికల ద్వారా మరో పోరాటానికి సిద్ధం కావాలని సూచించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాసులు గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జయపాల్ యాదవ్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

## గెలుపెవరిదో..?

- పాగా వేయాలని కాంగ్రెస్..
- పోగొట్టుకున్న చోటే రాబట్టుకోవాలని బీఆర్ఎస్
- సిట్టింగ్ స్థానం నిలుపుకొనేందుకు బీజేపీ యత్నం
- విజయమే లక్ష్యంగా దూసుకెళ్తున్న ప్రధాన పార్టీలు
- రసవత్తరంగా ఆదిలాబాద్ లోక్‌సభ సమరం




ఆదిలాబాద్ లోక్‌సభ సమరం రసవత్తరంగా మారుతోంది. ఇప్పటికే ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ పూర్తికావడం.. ప్రధాన పార్టీల అభ్యర్థుల నామపత్రాలకు ఆమోదం లభించడంతో ప్రచార పర్వంపై మరింత దూకుడు పెంచుతున్నాయి. పల్లె, పట్టణాల్లో ప్రచారం హోరెత్తుతోంది. 16ఏండ్లుగా విజయం దక్కని ఈ స్థానంలో పాగా వేయాలని కాంగ్రెస్ భావిస్తుండగా.. గెలిచి పట్టు నిలుపుకోవాలని బీఆర్ఎస్ యత్నిస్తోంది. ఇక సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని బీజేపీ ఆరాటపడుతుతోంది.

నవతెలంగాణ– ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ లోక్‌సభ స్థానాన్ని దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలు హోరాహోరీ తలపడుతున్నాయి. నెల రోజుల ముందు నుంచే ప్రచారం ప్రారంభమైనా.. నామినేషన్ల క్రతువు పూర్తికావడంతో మరింత ముమ్మరమవుతోంది. ఇప్పటికే కాంగ్రెస్ తరపున ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ నిర్వహించగా.. అంతకుముందు బీఆర్ఎస్ పార్లమెంటరీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. తాజాగా బీజేపీ తరపున మే 1న కాగజ్‌నగర్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రానున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అగ్రనేతల పర్యటనలతో వేడెక్కిన ఎన్నికల సమరం.. పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో మరింత పదునెక్కుతోంది. ఒకరిపై ఒకరు విమర్శల జడివాన కురిపించుకోగా.. అభ్యర్థుల గుణగణాలపైనా ఆరోపణాస్త్రాలు సంధించుకోవడం ఆసక్తికరంగా మారుతోంది.

విజయమే లక్ష్యంగా పావులు..!

ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రధాన పార్టీలు సమాయత్తమవుతున్నాయి. గత చరిత్రను పక్కన పెడితే.. తెలంగాణ ఉద్యమకాలంలో 2008లో లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి విజయం సాధించారు. ఆ తర్వాత ఆదిలాబాద్ లోక్‌సభ స్థానంలో గెలవని కాంగ్రెస్ ఈ సారి ఎలాగైనా విజయం దక్కించుకోవాలని గట్టి పట్టుదలతో ఉంది. ఉపాధ్యాయురాలు, ఆదివాసీ హక్కుల ఉద్యమకారిణి ఆత్రం సుగుణను ఆ పార్టీ నుంచి బరిలో దింపింది. తొలిసారి మహిళకు ఆ పార్టీ టికెట్ కేటాయించడమే కాకుండా గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోంది. మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు గెలుపు కోసం తీవ్రంగా కష్టపడుతున్నారు. ఆయా నియోజక వర్గాలకు చెందిన ఇతర పార్టీల కీలక నాయకులను పార్టీలో చేర్చుకోవడం ద్వారా బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతూ ప్రజల్లో సానుకూల స్పందన వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉండటంతో లోక్‌సభ స్థానాన్ని సైతం చేజిక్కించుకునేందుకు ఉమ్మడి జిల్లాలో మరింత పట్టు సాధించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

2014లో ఈ స్థానంలో గెలిచిన బీఆర్ఎస్ ఆ తర్వాత 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చవిచూసింది. ఆ సమయంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఆదిలాబాద్ లోక్‌సభ స్థానం కోల్పోవడం ఆ పార్టీకి నిరాశను మిగిల్చింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ పార్టీ ఘోర ఓటమి పొందినా.. లోక్‌సభ పరిధిలో ఓట్లు మాత్రం ఇతర పార్టీల కంటే అధికంగానే సాధించింది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును బరిలో దింపింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉమ్మడి జిల్లాలో తిరుగులేని శక్తిగా ఉన్న గులాబీ పార్టీ.. ఆ తర్వాత డీలా పడింది. కోల్పోయిన చోటనే తిరిగి రాబట్టుకోవాలనే ఉద్దేశంతో ఈ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పట్టునిలుపుకోవాలని భావిస్తోంది.

ఇక 2019 ఎన్నికల్లో గెలిచిన బీజేపీ మరోసారి విజయం సాధించాలని విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. సిట్టింగ్ ఎంపీగా ఉన్న సోయం బాపురావును కాదని బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన మాజీ ఎంపీ గోడం నగేష్‌కు టికెట్ కేటాయించింది. ఈ లోక్‌సభ పరిధిలో ఈ పార్టీకి తొలిసారి నలుగురు ఎమ్మెల్యేలు ఉండటం విజయానికి కలిసి వస్తుందని నేతలు విశ్వసిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు పల్లె, పట్టణాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అభ్యర్థి తరపున ప్రచారానికి అగ్రనేతలు కూడా జిల్లాకు రానున్నట్లు తెలుస్తోంది. గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్టు సమాచారం. ప్రధాన పార్టీలతో పాటు బీఎస్పీ, డీఎస్పీ కూడా గణనీయ సంఖ్యలో ఓట్లను సాధించాలని భావిస్తున్నాయి.

# సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ(ఎం) నేతల భేటీ

హైదరాబాద్:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం భేటీ అయ్యింది. ఈ సమావేశంలో సీఎంతోపాటు మంత్రి కొండా సురేఖ, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై వారు చర్చించారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పరస్పరం వారు అభిప్రాయాలు, అంచనాలను నివేదించుకున్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ ఇప్పటికే నామినేషన్ వేసి ప్రచారంలో ఉన్న విషయం తెలిసిందే. అక్కడ సీపీఐ(ఎం)కు మద్దతునివ్వడం మంచిదని ఆ పార్టీ సూచించింది. కాంగ్రెస్ అందుకు సిద్ధపడకపోయినా భువనగిరిలో సీపీఐ(ఎం) స్నేహపూర్వక పోటీ చేస్తూనే మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతునిస్తుందని ప్రకటించింది. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో స్థానికంగా కాంగ్రెస్‌కు సీపీఐ(ఎం) మద్దతు ప్రకటించింది. ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం తెచ్చింది. ఇటీవల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వచ్చిన సమయంలోనూ ఈ విషయాలను చెప్పింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇండియా కూటమి భాగస్వాములుగా బీజేపీని ఓడించడం కోసం భువనగిరిలో సీపీఐ(ఎం) నామినేషన్‌ను ఉపసంహరించుకోవాలనీ, కాంగ్రెస్‌కు మద్దతునివ్వాలంటూ సీపీఐ(ఎం) ప్రతినిధి బృందాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరినట్టు తెలిసింది. దీనిపై సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం తమ అభిప్రాయాన్ని పునరుద్ఘాటిస్తూనే సీఎం ప్రతిపాదనను పార్టీలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయపడింది. ఆదివారం సాయంత్రానికి తుదినిర్ణయం వెలువడే అవకాశమున్నట్టు తెలిసింది.

భువనగిరిలో పోటీ.. మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతు : తమ్మినేని

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానం మేరకు సీపీఐ(ఎం) ప్రతినిధి వర్గం చర్చించడానికి వెళ్లిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. సమావేశానంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించామన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పోటీ చేస్తున్నదని వివరించారు. అక్కడ పోటీ నుంచి సీపీఐ(ఎం) విరమించుకోవాలనీ, కాంగ్రెస్‌కు మద్దతివ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో మిగతా 16 సీట్లలో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. భువనగిరిలో సీపీఐ(ఎం)కు



కాంగ్రెస్ మద్దతివ్వాలని కోరారు. బీజేపీ, ఇతర శక్తులు గెలవకుండా ఉండాలంటే సీపీఐ(ఎం) పోటీ నుంచి విరమించుకుని కాంగ్రెస్‌కు మద్దతివ్వాలనీ, అందుకు సీఎం కొన్ని ప్రతిపాదనలు పెట్టారని చెప్పారు. వాటిపై తాము ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. పోటీలో కొనసాగాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. తమ నిర్ణయంలో మార్పు జరగాలంటే సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీలో చర్చించాల్సి ఉంటుందన్నారు. ఆ నిర్ణయాన్ని తర్వాత తెలియజేస్తామని అన్నారు. మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు.

సీపీఐ(ఎం) సహకారంతో ముందుకెళ్తాం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

సీపీఐ(ఎం) నాయకులతో చర్చలు జరిపామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంతోపాటు ఇతర స్థానాల్లోనూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరామన్నారు. మరికొన్ని రాజకీయ ప్రతిపాదనలను వారి ముందు పెట్టామని వివరించారు. బీజేపీ శక్తులను ఓడించేందుకు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేందుకు వారు అంగీకరించారని చెప్పారు. దేశంలోనూ ఇండియా కూటమితో కలిసి పనిచేస్తామన్నారు. ఒకట్రెండు విషయాల్లో సందిగ్ధత ఉన్నా అధిష్టానంతో చర్చించి ఆదివారంలోగా ఏకాభిప్రాయానికి వస్తామన్నారని అన్నారు. సీపీఐ(ఎం) సహకారంతో భవిష్యత్‌లో ముందుకెళ్తామని చెప్పారు. ఈ కలయిక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు పనిచేస్తుందన్నారు.

# వ్యాపారవేత్తకు సింగరేణి కార్మికునికి.మధ్య జరుగుతున్న పోటీ





**ఏ దళిత నాయకులకు లేని వేల కోట్లు వివేక్ కుటుంబానికి ఎక్కడివి ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి.కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ దుర్గం చిన్నయ్య**

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో శనివారం పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఎన్నికల ప్రచారంలో ఉదయం ఠాగూర్ స్టేడియంలో వాకర్సుతో కలిసి నడుస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరినారు తరువాత సూపర్ బజార్ సెంటర్లోని రాజు చౌక్ లోని టిఆర్ఎస్ ను గెలిపించాలని. పేర్కొన్నారు మధ్యాహ్నం పట్టణంలోని గాండ్ల సమ్మయ్య నివాసంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దుర్గం చిన్నయాలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించినారు

మీడియా సమావేశంలో.కొప్పుల ఈశ్వర్ బాల్క సుమన్ మాట్లాడుతూ

నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి గడచిన నాలుగు నెలలుగా ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొత్త హామీలతో ప్రజలను మభ్య పెడుతుంది.పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదు.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎందుకు ఓటెయ్యాలి నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలి.

కాంగ్రెస్ పార్టీ గతంలో ఆంధ్రాని తెలంగాణలో బలవంతంగా కలిపింది. 1969 తెలంగాణ ఉద్యమంలో 369 విద్యార్థులను బలి తీసుకున్న పార్టీ కాంగ్రెస్. 2004 లో తెలంగాణ ఇస్తామని మోసం చేసిన పార్టీ కాంగ్రెస్.

కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రైతు రుణమాఫీ చేసినందుకు ఓటేయాల

మహిళలకు 2500 రూపాయల పెన్షన్ ఇస్తున్నందుకు ఓటేయాలా

జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తున్నందుకు ఓటేయాలా

పెన్షన్ 4000 రూపాయలకు పెంచినందుకు ఓటేయాలా కళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయల తో పాటు తులం బంగారం అదనంగా ఇస్తున్నందుకు ఓటేయాలా

ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.కేసీఆర్ ది కుటుంబ పాలన అని విమర్శించిన కాంగ్రెస్ పెద్దలు ఒకే పార్లమెంటు నియోజకవర్గంలో వివేక్, వినోద్ ఇద్దరికి ఎమ్మెల్యేలు ఇప్పుడు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా వివేక్ కొడుకుకు టికెట్ ఇవ్వడం కుటుంబ పాలన, రాచరిక పాలన కాదా పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం వివేక్ కుటుంబ గుత్తాధిపత్యమా?

పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో, కాంగ్రెస్ పార్టీలో వేరే దళితులు లేరా అని ప్రశ్నించారు.

దేశం మొత్తం ఫ్యాక్టరీలు పెట్టిన వివేక్ కుటుంబం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎందుకు పెట్టలేదు? మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గం యువకులకు 45 వేల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేశారు. చెన్నూరు మేనిఫెస్టోలో చెప్పిన అగ్రికల్చర్ యూనివర్సిటీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఫ్యాక్టరీల ఏర్పాటు.ఏమయ్యాయి.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరు చేయబడిన స్పెషల్ డెవలప్మెంట్ నిధుల జీవోలని ఆపి పనులు నిలిపివేశారు. 1658 కోట్లతో ఏర్పాటు చేయనున్న చెన్నూర్ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేశారు.

వివేక్ చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధిని అటకెక్కించి తన కొడుక్కి ఎంపీ టికెట్ ఇప్పించుకుని లబ్ధి చేకూర్చుకోవాలని ఆరాటపడుతున్నారు.

కాంగ్రెస్ హై కమాండ్ కి, రేవంత్ రెడ్డికి వందల కోట్లు ఇచ్చి తన కొడుక్కి ఎంపీ టికెట్ తెచ్చుకున్న వివేక్ చెన్నూరు అభివృద్ధిని గాలికి వదిలేసారు.

దేశంలో ఎన్నో గొప్ప గొప్ప పదవులు అనుభవించిన దళిత నాయకులు, కేంద్ర మంత్రులుగా పని చేసిన ఏ దళిత నాయకులు కూడా సంపాదించని వేల కోట్లు వివేక్ కుటుంబ సభ్యులు ఎలా సంపాదించారో ప్రజలు అర్థం చేసుకోవాలి.రాజకీయాల్లో నిలకడ, నిబద్ధతలేని రాజకీయ నాయకులు వివేక్ కుటుంబ సభ్యులు. చివరి వరకి కాంగ్రెస్లోనే కొనసాగుతామని మాట ఇవ్వగలరా.. వారి ఆస్తులను కాపాడుకోవడం కోసం, వ్యాపారాలు చేసుకోవడం కోసం మాత్రమే రాజకీయాలను వాడుకుంటారు తప్ప ప్రజలకు ఏమి చేయరు.

బసంత్ నగర్ లో ఎయిర్పోర్ట్ ఏర్పాటు చేయాలని బిజెపి పార్టీని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదు.బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదు.

కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ సింగరేణి గనులను సింగరేణి కేటాయించకుండా వేలంపాటలో పెట్టి ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పారు.

తెలంగాణ అభివృద్ధి కోసం, తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడాలంటే ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ గెలవాలి.

సౌమ్యుడు, గుణవంతుడు, సింగరేణి సంస్థలో 26 సంవత్సరాలు పనిచేసిన కార్మికుడు, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజార్టీతో ఆశీర్వదించండి.ఇప్పుడు జరిగే పోటీ తెలంగాణ ఛాంపియన్ బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ వ్యతిరేక పార్టీలైన కాంగ్రెస్ బిజెపికి మధ్య పోటీ. సౌమ్యుడు గుణవంతుడు ఈశ్వరన్నకు.. ధనవంతుడుకి మధ్య జరుగుతున్న పోటీ..

ఒక వ్యాపారవేత్తకు..ఒక సింగరేణి కార్మికునికి మధ్య జరుగుతున్న పోటీ..

ఆగర్భ శ్రీమంతుడికి భూగర్భ గని కార్మికుడికి మధ్య జరుగుతున్న పోటీ..

సింగరేణి కార్మికుల పక్షాన కార్మికుల గొంతుగా కొప్పుల ఈశ్వర్ ఢిల్లీలో పోరాడుతారు. కొప్పుల ఈశ్వర్ గెలిస్తే ప్రజలకు లాభం. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే వివేక్ కుటుంబానికి లాభం ప్రజలు ఆలోచించాలి. ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ టిఆర్ఎస్ ప్రెసిడెంట్ సుదర్శన్ గౌడ్ పట్టణ ఇన్చార్జి గాండ్ల సమ్మయ్య సీనియర్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ పట్టణంలోని కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచులు



**కండువా కప్పి పార్టీ లోకి అహ్వానించిన కాంగ్రెస్ ఏంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి..**

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి :

రాయికల్ మండలం ఇటిక్యాల మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు మైతాపూర్ మాజీ సర్పంచ్ ఎండీ అజారొద్దిన్, భూపతిపూర్ మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేకర్ తో పాటు

నాయకులు మేర శ్రీనివాస్, మగ్రిపెల్లి ఖాసిం అనంతుల సుమన్ శనివారం నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సమష్టిగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు.

## చెన్నూరులో100 మంది పైగా.కాంగ్రెస్ పార్టీలో చేరిక





**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా.చెన్నూర్ పట్టణంలో శనివారం వివిధ పార్టీల నుండి సుమారు 100 మంది బీఆర్ఎస్ మరియు ఇతర.నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వివేక్ వెంకటస్వామి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనిని చూసి ఆకర్షితులై పార్టీలోకి రావడం జరుగుతుందని చెన్నూరు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ మనగడ ప్రశ్నార్థకరమైందని పేర్కొన్నారు రాబోయే ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని కార్యకర్తలకి పిలుపునిచ్చినారుఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్,సూర్యనారాయణ, రాజీరెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం అభ్యర్థి జహంగీర్ కు ఒక్క అవకాశం ఇవ్వండి

**- నారి ఐలయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 27 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

సిపిఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రజల మనిషి ఎండి జహంగీర్ కు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు శనివారం రోజున మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో సిపిఎం అభ్యర్థి జహంగీర్ గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న జహంగీర్ కు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు భువనగిరి పార్లమెంట్ ఏర్పడిన తర్వాత రెండుసార్లు కాంగ్రెస్,ఒకసారి బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయకుండా వాళ్ల పదవులను, వ్యాపారాలను పెంచుకునేందుకు ప్రయత్నించారని ఈ ప్రాంతంలో రైతాంగానికి సాగునీరు అందించే బునాది గాని కాలువను పూర్తి చేయలేక పోయారని విమర్శించారు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో జహంగీర్ యొక్క సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే రైతాంగ సమస్యలు పరిష్కారం చేసేందుకు పోరాడుతారని బునాది గాని కాలువను పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి మూసి మురుగునీరు కాకుండా గోదావరి జలాలను సాగునీరుగా అందిస్తారని తెలిపారు ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి ఈ ఎన్నికల్లో జహంగీర్ ను ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,జిల్లా నాయకులు మామిడి వెంకటరెడ్డి,సిపిఎం మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ మొగిలిపాక గోపాల్,దొడ్డి భిక్షపతి,సిపిఎం శాఖ కార్యదర్శి గుండెపురి నరసింహ సిపిఎం సీనియర్ నాయకులు జక్కా రాఘవరెడ్డి మొగిలి పాక జహంగీర్ ఎస్ఎఫ్ఐ నాయకులు వేముల జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం.



**యాదవ సంఘం మండల అధ్యక్షులు వాసరి రవి యాదవ్.**

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి

యాదవులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని యాదవ సంఘం మండల అధ్యక్షులు వాసరి రవి యాదవ్,ప్రధాన కార్యదర్శి లాల్చావుల రాజేష్ యాదవ్ అన్నారు.రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన భూషణ వేణి శ్రీనివాస్ యాదవ్,లలిత ల కుమార్తె భూషణ వేణి వైష్ణవి స్థానిక మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసించి ఎంపీసీ లో1000 మార్కులకు గాను 983 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది.దీనికి గాను మధ్య తరగతి కుటుంబం లో పుట్టి ఇటిక్యాల ప్రభుత్వ ఆదర్శ(మోడల్)పాటశాలలో విద్యనభ్యసించి గ్రామ,మండల,జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప చేసిన వైష్ణవి నీ రాయికల్ మండల యాదవ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.అనంతరం భగవద్గీతను అందజేసి విద్యార్థినీ నీ అభినందించారు.విద్యార్థినిని ప్రోత్సహించిన తల్లితండ్రులను,ఉపాధ్యాయులను ప్రశంసించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి ప్రభుత్వ విద్యా సంస్థలో చదివి రాష్ట్ర స్థాయిలో విద్యార్థిని రాణించడం శుభ పరిణామం అని,విద్యార్థులు,యువకులు ఆమెను ఆదర్శంగా తీసుకోనీ మంచి ఉన్నత హోదాలు పొందాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకులు వేల్పుల స్వామి యాదవ్,మండల నాయకులు ఆసరి మల్లేష్ యాదవ్,గడ్డం మల్లారెడ్డి యాదవ్,బుసనవెని శ్రీనివాస్ యాదవ్,బుసనవెని రమేష్ యాదవ్,బుసనవెని గంగరాజం,కొక్కెర చంద్ర శేఖర్ యాదవ్,నల్ల గంగా రెడ్డి యాదవ్,కొక్కెర రాజు యాదవ్,నేతుల రాజేందర్ యాదవ్,ముక్కెర బీమయ్య యాదవ్,ఉపాధ్యాయులు ఏద్దండి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ...

మనోహరాబాద్ 27 ఏప్రిల్(ప్రజా గొంతుక)

స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రం సంగారెడ్డి అధ్వర్యంలో మహిళలకు మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు శిక్షణ సంస్థ డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన 18 నిండి ఉండి 45 సంవత్సరాల లోపు గ్రామీణ మహిళలకు మే 20 నుండి నెలరోజుల పాటు మగ్గం వర్క్ లో ఉచితంగా శిక్షణ ఉంటుందని,శిక్షణ సమయంలో ఉచిత వసతితో పాటు భోజనం కూడా ఉంటుందని,శిక్షణ పూర్తయిన తరువాత మగ్గం వర్క్ టూల్ కిట్ ను ఉచితంగా ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.రేషన్ కార్డ్,ఆధార్ కార్డ్,పదవ తరగతి మెమో,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాఫీలు,నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో మే 18 లోపు దరఖాస్తు చేసుకోవాలని,ఇతర వివరాల కోసం 9704446956,9490129839 నెంబర్ లలో సంప్రదించాలని వారు సూచించారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య చేతుల మీదుగా కళాసేవా పురస్కారం అందుకున్న అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ దివ్యమూర్తికి కళాసేవా పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని ఆర్కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ వారు దివ్యమూర్తికి ఇవ్వడం జరిగింది. ఈ కళాసేవా పురస్కారాన్ని పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య చేతుల మీదుగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి అందుకోవడం జరిగింది. ఇప్పటివరకు తనకు 31 అవార్డులు వచ్చాయని గుగ్గిళ్ల దివ్యమూర్తి తెలియజేశారు. వనజీవి రామయ్య దివ్యమూర్తిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మై కంప్యూటర్స్ అధినేత బూర సైదారావు గౌడ్, ఎస్ డి ఎల్ రాంబాబు, దేశ గాని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం పూజా కార్యక్రమం





కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , ఎమ్మెల్యే అనీరుధ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిపాల్గొన్న ప్రముఖ పట్టణ నాయకులు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం గృహ యజమాని రంగారెడ్డిగూడెం ప్రియాంక రవి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ నాయకులు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్ పట్టణంలోనీ విజయ్ నగర్ కాలనిలో రంగారెడ్డి గూడ కి చెందిన రవి నూతన గృహప్రవేశం పూజ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రదార్థాలు స్వీకరించి గృహ యజమాని ప్రియాంక , రవి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ రెడ్డి , మోహన్ రెడ్డి , ఏ రెడ్డి చక్రం రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ....



మనోహరాబాద్ 27 ఏప్రిల్(ప్రజా గొంతుక)

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయడం అభినందనీయమని గ్రామ మాజీ ఉపసర్పంచ్ రేణుకుమార్ అన్నారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం గౌతోజిగూడెంలో సిఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ అద్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచిత మందులను అందజేసారు.ఈ సందర్భంగా సిఎంఆర్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ ఎండలో క్యాంప్ నిర్వహించి,గ్రామాభివృద్ధికి పాటు పడుతున్నందుకు వారిని అభినందించారు.అనంతరం జె.ఎన్.టి.యు ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్.శోభారాణి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ గురించి వివరించడం జరిగింది.ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నిఖిల,సతీష్,సిఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందం,వాలంటీర్లు,గ్రామ ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 27 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగి రి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసి రెడ్డిగూడెం గ్రామానికి చెందిన పత్తేపు లలిత అనారోగ్య కారణంగా మృతి చెందడం జరి గింది. వారి కుటుంబానికి దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బాలగోని లక్ష్మీనారాయ ణ గౌడ్ రూ.5000 బీపీల్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాపోలు విష్ణు, దాసరి శ్రీనివాస్, రాసూరి ఐ లయ్య,కుటుంబ సభ్యులు తదితరులు పా ల్గొన్నారు.

## రామగుండం కమిషన్ పరిధిలో డ్రోన్ వినియోగం పై నిషేధాజ్ఞలు

రామగుండం సిపి కమిషనర్ ఎం శ్రీనివాసులు ఐపీఎస్ (ఐజి)



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జోన్ ల పరిధిలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన వివిఐపి విఐపి లు హెలికాప్టర్ల ద్వారా రావడం జరుగుతుంది అందువలన డ్రోన్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధిస్తూ ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా డ్రోన్ వినియోగం చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిపి ఎం శ్రీనివాసులు. తెలిపారు.

## వలిగొండ ఎక్స్ రోడ్ నుండీ మార్కండేయ గుడి వరకు బీటి రోడ్



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషితో వలిగొండ ఎక్స్ రోడ్ నుండీ మార్కండేయ గుడి వరకు నిర్మిస్తున్న బీటి రోడ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పరిశీలించారు.చైర్మన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ బీటీ రోడ్ నిర్మాణము సత్వరమే నెల రోజులలో పనులు పూర్తి చేయాలని చెప్పి అధికారులను ఆదేశించారు.చౌటుప్పల్ పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తునటువంటి చిరకాల కోరిక నెరవేరడం జరుగుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సుర్వినర్సింహా గౌడ్,గోషికవినయ్,గోషికనరసింహా,కర్నాటిశ్రీశైలం,ఎరుకలవినాయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో చైత్ర మాసం సంకష్టహర చతుర్థి పూజ వేడుకలు

హాజరైన పట్టణ ట్రాఫిక్ సిఐ కె.చంద్ర శేఖర్

ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం 20వ వార్డు వినాయక గంజ్ లోని గణేష్ దేవాలయంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం చైత్రమాస సంకష్ట హర చతుర్థి పూజలు చేసినారు.ఇట్టి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా షాద్ నగర్ పట్టణ ట్రాఫిక్ సిఐ శ్రీ కె.చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఇందులో భాగంగా మలగారి సత్యనారాయణ మరియు ఆలయ ట్రస్ట్ సభ్యులు పట్టణ ట్రాఫిక్ సిఐ శ్రీ కె.చంద్ర శేఖర్ ను ఘనంగా సన్మానించారు.నెల నెల క్రమం తప్పకుండా సంకష్టహర చతుర్థి పూజలు చేస్తున్న మలగారి సత్యనారాయణను ట్రాఫిక్ సిఐ అభినందించారు.ప్రతి నెలా నిర్వహించే అన్నదానంలో భాగంగా శనివారం కూడా ఆలయ ట్రస్టు సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం పెద్ద ఎత్తున నిర్వహించారు.గత 7 సంవత్సరాలుగా అన్నదానం నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను ట్రాఫిక్ సిఐ అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు వన్నాడ వెంకటేష్ గౌడ్, గాంధీ నగర్ కాలనీ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎ. అభిలాష్, బీఆర్ఎస్ బిసి అధ్యక్షుడు కత్తి శేఖరప్పా,పి.గోపాల్, ఆర్యవైశ్య సభ్యులు తాడిశెట్టి ప్రకాష్, గజావాడ నర్సిములు, బిక్కుమల్ల శ్రీనివాస్, శ్రీకాంత్ దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, గజానంద్, ఓం ప్రకాష్, చగన్, భరత్, కీర్తి శ్యామ్, యూత్ సభ్యులు ఎం.ప్రకాష్, శ్రీధర్, విష్ణు సహస్ర నామ పారాయణ మండలి షాద్ నగర్ సభ్యులు, మహిళలు, భక్తులు, ఆలయ పూజారి వికాస్ శుక్లా పాల్గొన్నారు.



## మంచిర్యాల్ మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న.....



మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం / మంచిర్యాల్**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని మంచిర్యాల్ మున్సిపాలిటీలో ఆరవ వార్డు అయినా గర్మిళ్లలో ఇంటింటి ప్రచారంలో భాగంగా మంచిర్యాల్ మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అమలు చేయడానికి వీలుకాని పథకాలు హామీలు ఇస్తున్నారని ఆ పార్టీలు అధికారంలోకి వస్తే అభివృద్ధి వెనక బడుతుందని అన్నారు. ఇప్పుడు ప్రజలంతా బిఆర్ఎస్ వైపే చూస్తున్నారని పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో యువతకు ఉపాధి అవకాశాలు రావాలంటే పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకొనివెళ్ళాల్సిన భాధ్యత అందరిది

ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి విజయేందిర బోయి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

తెలంగాణ సెక్రటేరియట్ ఎస్సి, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల పేరుతొ మహాత్మా జ్యోతిబా పూలే, బాబు జగ్జీవాన్ రామ్, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ యొక్క జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జయంతి ఉత్సవాలకు విజయేందిర బోయి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి,రవాణా,రోడ్లు,భవనముల శాఖా వారు ముఖ్య అతిధిగా హాజరై, మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకొనివెళ్ళాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి సభా అధక్ష్యులు జి.ప్రశాంత్ కుమార్,అధ్యక్షులు, తెలంగాణ సెక్రటేరియట్ ఎస్సి,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ సెక్రటేరియట్లో పనిచేసే ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తామని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాము భూక్యా, ఉపాధ్యక్షులు ఎస్.కిషోర్ కుమార్,రమేష్ కుమార్, కోశాధికారి బి.సోమన్న, జి.తులసీదాస్ రాష్ట్ర అధ్యక్షులు,ఎం.ఎస్.టి, జె. ప్రేమ్ (ప్రధాన కార్యదర్శి, టి.ఎస్.ఎస్.ఎ, కే.స్వామి, కే.శ్రీనివాస రావ్, భాను కిరణ్, నర్సింగ్, రాజీవ్ చంద్,సుధీర్, రవీందర్ తో పాటు కార్యవర్గం సభ్యులు, సచివాలయంలో పనిచేసే ఉన్నత అధికారులు, సచివాలయంలోని వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులందరూ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ అభ్యర్ధి రఘురామ్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపిచ్చుకుంటాం

## ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురామ్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపిచ్చుకుంటాం

### తుమ్మల యుగంధర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

(ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో)

ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, గెలుపుకు వ్యూహం సిద్ధంగా ఉందని, పార్లమెంట్ పరిధిలోని అత్యధిక అసెంబ్లీలలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీని సాధించడం ఖాయమని పార్లమెంట్ శనివారం మన సాక్షి గొంతుక విలేకరి తో తుమ్మల యుగేందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కరపత్రాలతో ప్రచారాన్ని పెద్ద ఎత్తున ముమ్మరం చేస్తున్నట్లు చెప్పారు. అసెంబ్లీలో50 వేల మెజార్టీకి తగ్గకుండా రామసహాయం రఘురాం రెడ్డి, గెలుపు సాధ్యపడుతుందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పొంగులేటికి , తుమ్మల కి కూడా పెద్ద ఎత్తున ఓట్లు పడనున్నాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ రూపొందించిన వ్యూహం పెద్ద ఎత్తున అమలు చేసేందుకు వేచి చూస్తున్నామని అన్నారు. గతంలో అధికారం తమ చేతిలో లేకపోయినప్పటికీ అనేక వ్యూహాలతో పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీలలో ఎమ్మెల్యేలను గెలిపించుకున్న సత్తా ఉందని ఇప్పుడు రామసహాయం రఘురాం రెడ్డి, గెలుపు కోసం కూడా ఈ ఎన్నికల్లో చివరి అస్త్రంగా వ్యూహాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. తమ చేతిలో అనేక వ్యూహాలు, ఆయుధాలు ఉన్నాయంటూ వివరించారు. 6 గ్యారంటీలు రుణమాఫీ తదితర ఆయుధాలు తమ చేతిలో ఉండగా సరికొత్త వ్యూహంతో అటు బిజెపిని ఇటు బీఆర్ఎస్ పార్టీని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తామని మంత్రులు స్పష్టం చేశారు. గత పది ఏళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి కెసిఆర్ ఆయన కుటుంబం ఆర్థిక దోపిడీకి, పాలన విధ్వంసానికి పాల్పడిందని ఆరోపించారు. మరోవైపు బిజెపి మతపిచ్చితో విద్వేషాలను రెచ్చగొట్టి మరోసారి కేంద్రంలో అధికారం కోసం పాకులాడుతుందని వీటిని ప్రజల ముందు బయటపెట్టి కాంగ్రెస్ పార్టీని ఎలా గెలిపించుకోవాలో తమకు తెలుసని అన్నారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో కూడా,రామసహాయం రఘురాం రెడ్డి, గెలుపుకు పూర్తి కసరత్తు మొదలైందని మరింత ఉధృతంగా వ్యూహాలను అమలు చేస్తామని అన్నారు. 6 గ్యారంటీలను పూర్తిగా అమలు చేసేందుకు కొంత ఆటంకం ఏర్పడిందని, త్వరలోనే ఆరు గ్యారెంటీలతో పాటు రుణమాఫీ చేయబోతున్నామని దీమా వ్యక్తం చేశారు.



## 1 38వ మే డే ను ఎనిమిది గంటల పని దినల రద్దు వ్యతిరేకిస్తు పోరాడుదాం

### ఐఎఫ్టియు జి రామయ్య...

ఖమ్మం ఏప్రిల్ 27 :

ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పెట్టుబడుదారి విధానానికి వ్యతిరేకంగా శ్రమదోపిడికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పరిధినాల కై కార్మికులు పొరటాలు నిర్వహించాలని జి రామయ్య పిలుపునివాడం జరిగింది

ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు మేడే 138 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలో చికాగో నగరంలో పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా వెట్టీ చాకిరికి వ్యతిరేకంగ యాజమాన్యాల బానిసత్వానికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పనితీరం కోసం మహోత్తరా పోరాటలు నిర్వహించడం జరిగింది. ఆ పోరాటాల ఫలితంగా నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగిస్తున్నారని పరిస్థితి ఉంది కానీ దేశంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం మొత్తం 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కార్డు తీసుకొచ్చి కార్మికులను బానిసత్వంలోకి తీసుకొస్తున్నారని పరిస్థితి ఉన్నదని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య అన్నారు ఈరోజు ఖమ్మం నగరంలోని స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం ఎన్ఎస్పీ క్యాంపులో ఐ ఎఫ్ టి యు ఖమ్మం ఏరియా కమిటీ సమావేశం బొమ్మకంటి రమేష్ అధ్యక్షతన జరిగినది సమావేశంలో జి రామయ్య పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం కొచ్చినంగా ఆదానే అంబానీలకు అనుకూలంగా తమ విధానాలని ప్రవేశ పెడుతున్నారని కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ఎనిమిది గంటల పది దినాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసే పరిస్థితి కేంద్రంలో కొనసాగుతున్నదని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని వారు అన్నారు నేడు నిత్యాస వస్తూ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి పెట్రోల్ డీజిల్ రేటు పెరుగుతున్నాయి కానీ అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు వేతనాలు పెంచడంలో పాలకవర్గాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారన్నారు చికాగో అమరవీరుల సాక్షిగా ఎనిమిది గంటల పనిదానం కోసం కార్మికుల హక్కుల కోసం దేశంలో ప్రపంచంలో కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని వారు కార్మిక వర్గానికి పిలుపులో జరిగింది మేడే 138వ సంవత్సరం అవుతున్న సందర్భంగా కార్మికులు రాబోయే ఎన్నికల్లో హిందూ పాసిజానికి వ్యతిరేకంగా బిజెపికి వ్యతిరే కంగా తన ఓటు హక్కును ఉపయోగించకొవలని కార్మిక హక్కుల కోసం ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది




ఈ సమావేశంలో ఐఎఫ్టియు ఖమ్మం నగర కార్యదర్శి కే శ్రీనివాసు మరియు నాయకులు జే రాంబాబు తిరుపయ్య శ్రీను జి రాంబాబు రమేష్ శోభన్ మహేష్ ఉపేందర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

**డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్**

**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):**
వికారాబాద్ జిల్లా కులక్చర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల అనుసారంగా డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బిఎస్. ఆంజనేయులు,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరగబోయే చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పథంలో నిర్వహించాలి అంటే ఇప్పుడు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి బావ మరిది చెన్నారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,జిల్లా యువ నాయకులు కుమ్మరి



స్వామి, ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం, మాజీ ఎంపీపీ అంజయ్య గౌడ్, జిల్లా నాయకులు విట్టల్ నాయక్,మాజీ సర్పంచ్ అనురాధ బాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,

# కొత్తగూడెం జిల్లా పార్టీ ఆఫీసులో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

**భారత రాష్ట్ర సమితి పార్టీ 24 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి మరియు జెండా ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ ఉద్యమ నేత దిండిగాల రాజేందర్, జిల్లా నాయకులు లక్కినేని సురేందర్ మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, పార్టీ ప్రజా ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, మండల నాయకులు చీమల సత్యనారాయణ,ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు పీవీ కృష్ణారావు, ప్రచార కార్యదర్శులు గిన్నారపు రాజేష్, రాచపల్లి శ్రీను, కొత్తగూడెం జిల్లా, సోషల్ మీడియా నాయకులు ఎంటెక్ మహేందర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ సాతాల హరికృష్ణ, యువజన నాయకులు, నీలం రాజశేఖర్, మునిగంటి శివ, తదితరులు పాల్గొన్నారు.**



# ఈనెల 30న జరిగే కెసిఆర్ రోడ్ షో ను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:
ఈ నెల 30 వ తేదీన సాయంత్రం 6 గంటలకు కొత్తగూడెంలో జరిగే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రోడ్ షో కు దుమ్ముగూడెం మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భద్రాచలం నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు మానే రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం లక్ష్మీనగరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మే 13 తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో మహాభూబాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి అయిన మలోత్ కవిత గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనుకుడిలా పనిచేయాలని, గడిచిన 5 సంవత్సరాలలో ఆమె మన భద్రాచలం కు కొత్త రైల్వే లైన్ కావాలని, పాండురంగాపురం నుండి సారపాక వరకు రైల్వే లైన్ ను నిర్మించాలని పలు మార్లు పార్లమెంట్ లో మన వానిని వినిపించారని, భద్రాచలం లో విజయవాడ జగదల్పూర్ జాతీయ రహదారి లో భాగంగ నిర్మింస్తున్న కొత్త వంతేన పనులు నత్తనడకన నడుస్తున్న వేళా సంబందిత కేంద్రమంత్రులతో మాట్లాడి పనులు వేగవంతం అయేందుకు కృషి చెశారని అందుకే మళ్ళీ ఒకసారి మలోత్ కవిత ను గెలిపించుకునే బాధ్యత మనఅందరి పై ఉన్నదనిఅనారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు అన్నే సత్యనారాయణ మూర్తి, కణితి రాముడు, ఎంపీపీ రేసు లక్ష్మీ, పార్టీ అధికారప్రతినిది ఎండి జానిపాష, ప్రగళ్లపల్లి ఎంపీటీసీ లు మడకం రామారావు,



సోడీ తిరుపతిరావు పార్టీ సహాయకార్యదర్సులు కల్లూరి ఆదినారాయణ, జుంజురి జయసింహ, పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు. యూత్ కమిటీ అధ్యక్ష కార్యదర్సులు అల్లాడి వెంకట్. జీలకర గంగరాజు మాజీ ఉపసర్పంచులు జెట్టి రామకృష్ణ, మడకం భూపతి, పార్టీ సీనియర్ నాయకులు కణితి లక్ష్మణుడు,కొండపల్లి నరేంద్ర, కారం వెంకటేశ్వర్లు, పాయం వెంకటేష్, వెంకటేశ్వర్లు, అజ్మీరా రమేష్, ఆకుల అనిల్, పొడుతురి నాగరాజు, కల్లూరి కామేష్, పొడకపల్లి శ్రీను, పాంద్ర రాము తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కెఎస్ఆర్ ట్రస్ట్ ట్రస్ట్ చైర్మన్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని
చాపల గూడెం గ్రామంలో కెఎస్ఆర్ ట్రస్టు సేవలు నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ కొనసాగుతాయని కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాపల గూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం చిట్టిల లక్ష్మయ్య చౌడపూర్ నుండి కుల్కచర్ల వైపు వస్తుండగా గండి చెరువు సమీపంలో రోడ్ యాక్సిడెంట్ జరిగింది. ఈ ప్రమాదాన్ని కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి చాపల గూడెం గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మయ్య ద్వారా తెలుసుకొని ఆర్థిక ఇబ్బంది ఉందని హాస్పిటల్ ఖర్చుల అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బసప్ప,అంజి,నర్సింలు,గోపాల్, కుటుంబ సభ్యులు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్
చౌటుప్పల్ మున్సిపాలిటీలో సీపీఎం,బిఅర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. మునుగొడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డిరాజగోపాల్ రెడ్డి సమక్షములో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు ఆద్వర్యములో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ వార్డ్ సభ్యులు బత్తులవిప్లవ్ తో పాటు మరో50 మంది శనివారం రోజున కాంగ్రెస్ పార్టీలో చెరడం జరిగింది. ఉడుగు శ్రీను,ఉడుగురమేష్,దేపరాజు,రాములు,యరసానిసతీష్,జోరికేనగేష్,గోషికనరసింహ,ఒరగంటి రాజేందర్, మహేందర్ వీరితో పాటు మరో 50 మంది యువకులు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మున్సిపల్ ఆద్యక్షులుసుర్వినరసింహాగౌడ్, మండల ఆద్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ ప్రదాన కార్యదర్శి పందుల



రాజేశ్ గౌడ్,కొయ్యడసైదులు, మొగుదాలరమేశ్గౌడ్,సందగళ్లసతీష్,బొబ్బిల్లమురళి,బొంగుజంగయ్య,హన్నుబాయ్,చెరకులింగ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన డా.కోట రాంబాబు





ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్
కోదాడ వద్ద జరిగిన రోడ్ ప్రమాదంలో బోనకల్ మండలం గోవింధాపురం గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు ఆరుగురు మరణించగా ఒకరు గాయాలతో ఖమ్మం లోని కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా వారిని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూడాలి అని కోరారు. ఇటీవలే రోడ్ ప్రమాదంలో గాయపడిన అల్లిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనిగల్ల నాగేశ్వరరావు కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలు విద్యులను అడిగి తెలుసుకొని వారికి ధైర్యం కల్పించారు.

## ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ దే



**ఎలక్షన్ కోడ్ తర్వాత మరో గ్యారంటీని కూడా అమలు చేసి కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను చాటుకుంటుంది**
**పార్లమెంట్ ఎలక్షన్ తర్వాత బీఆర్ఎస్ కనుమరుగవుతుంది**
**ఉనికిని కాపాడుకోవడం కోసమే జడ్పీ చైర్మన్ అసత్య ఆరోపణలు**

ప్రజాగొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్
పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో డబల్ బెడ్ రూమ్,దళితులకు మూడెకరాల భూమి,నిరుద్యోగ భృతి ఇలా మొత్తం అసత్య హామీలతో ప్రజలను నిండా ముంచిన బీఆర్ఎస్
వచ్చే పార్లమెంట్ ఎలక్షన్ లో బీఆర్ఎస్కు డిపాజిట్లు గల్లంతేరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుంది. విలేకరుల సమావేశంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు
ఈ కార్యక్రమంలో కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, వైస్ ఎంపీపీ గూగులోతు రమేష్, మాజీ సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ్ కుమార్, శాస్త్రి తిరుపతిరావు, బద్రి నాయక్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కు అండగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ.....



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్
బొంపల్లి గ్రామము కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొనగళ్ల లాలయ్య ఈ రోజు అనారోగ్యంతో బాధపడుతూ ఉదయం 5 గంటలకు చనిపోవడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న బొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి ఇంటి దగ్గరికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తల కు అండగా ఉంటుందని,వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇవ్వడము జరిగింది. వారికి తక్షణ సహాయం కింద అంతిరెడ్డి . 5000 రూ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాంధే రాములు,మాజీ ఎంపీటీసీ వెంకట్,నర్సింహారెడ్డి, చంద్రశేఖర్, మల్లారెడ్డి,బషీర్,భాస్కర్,హైమద్, యాదయ్య,ప్రభాకర్,హన్మయ,మహేష్, ఎన్, వెంకటయ్య, యాదయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఎంపిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఆశీర్వాదించండి



### విస్తృతంగా కొండకు అండగా కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ ప్రచారం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం రాంపూర్, చాపల గూడెం గ్రామంలో కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి ఉపాధి హామీ కార్మికులతోటి మరియు ఇంటింటికి బీజేపీ ప్రచారం నిర్వహించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బలపరచాలనే ఉద్దేశంతో యువత గ్రామంలో ముందుండి మేము పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తామని చెప్పడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా గత పది సంవత్సరాల నుండి కొండ విశ్వేశ్వర్ రెడ్డి సామాజిక సేవా దృక్పథంతో విద్య వైద్య పరంగా,నిరుపేద అనాధలకు దివ్యాంగులకు చేయూత అందిస్తున్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలో లేకున్నా ఇక్కడి ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, ఉపాధి హామీ కూలీలకు 300/-300 రూపాయలు పెంచడం,ఉజ్వల గ్యాస్ యోజన కింద ఉచిత సిలిండర్లు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ యోజన కింద సంవత్సరానికి 6000/- రూపాయలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉలుకు పలుకులేని బిజెపి
## మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి

ప్రజా గొంతుక న్యూస్
ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

కానరాని అభ్యర్థి ప్రచారం

పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న వేళ బీజేపీ ఎంపీ అభ్యర్థి కనీసం ప్రచారం కూడా నిర్వహించడం లేదని బిజెపి కార్యకర్తలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పినపాక నియోజకవర్గానికి వచ్చేసరికి శాసనసభ ఎన్నికలలో కార్యకర్త స్థాయి నుంచి జిల్లా నాయకులు వరకు ప్రచారం గట్టిగా నిర్వహించారు. అనుకున్న స్థాయిలో ఓట్లు పడకపోయినా పార్టీ కోసం వారు నమ్ముకున్న నాయకుడు కోసం ఇంటింటికి ప్రచారంలో పాల్గొని పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రయత్నం చేశారు, కానీ పార్లమెంటు ఎలక్షన్స్ కు వచ్చేసరికి చతికిలబడ్డ వారిలా జిల్లా స్థాయి నుండి మండల స్థాయి నాయకుల వరకు ఎవరికి వారే యమునా తీరే లాగా ఉండడం విస్మయానికి గురిచేస్తుంది. ఇలాగే కొనసాగితే ఆకాస్త ఓటు బ్యాంకు కూడా ఇతర పార్టీలకు వెళ్తాయని బిజెపి నాయకులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇతర పార్టీలతో పోల్చితే బిజెపి ప్రచారంలో వెనుకంజ లో ఉందనేది నగ్నసత్యం. ఇకనైనా బిజెపి అధిష్టానం మేల్కొని ఆకాస్త ఓటు బ్యాంకు తరలిపోకుండా జాగ్రత్త పడితే మంచిదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం.రాబోయే రోజుల్లో బిజెపి అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## ముమ్మరంగా కొనసాగుతున్న తనిఖీలు..

**25 తులాల అభరణాలు స్వాధీనం**


కోహెడ ఏప్రిల్.27 (ప్రజా గొంతుక):-

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో... పలు చెక్ పోస్టుల వద్ద, పోలీసులు ముమ్మరంగా



తనిఖీలు చేపడుతున్నారు. శనివారం, కోహెడ మండలం బస్వాపూర్ గ్రామాల్లోని, చెక్ పోస్ట్ వద్ద తనిఖీల్లో భాగంగా 25 తులాల బంగారని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ తిరుపతి తెలిపారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం అక్కన్నపల్లి గ్రామానికి చెందిన తిపని శ్రీహరి తండ్రి లక్ష్మయ్య, కరీంనగర్ నుండి, అక్కన్నపల్లి వస్తుండగా.. బస్వాపూర్ లో పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి, ఈ అభరణాలను, %ఖీూ% టీం లీడర్ దేవేంద్రకు అప్పగించారు. హెడ్ కానిస్టేబుల్ %+ూ% ఖాన్, కానిస్టేబుల్, %దీ% రమేష్, %ూ% రాజ్ కుమార్ రికార్డ్ అసిస్టెంట్, %+% అంజయ్య ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
## మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు



పెద్దవంగర, ఏప్రిల్ 27, (ప్రజా గొంతుక )

పెద్దవంగర మండలంలోని పోచారం గ్రామపంచాయతీ పరిధిలోని బద్రు తండాకు చెందిన సీనియర్ నాయకుడు ధరావత్ సోమాని అనితల ఏకైక పుత్రిక శ్రీవసంత రాజేందర్ ల వివాహ మహొత్సవానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భానోత్ వెంకన్న,నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి, భానోత్ సీతారాం నాయక్, ఎర్రగొర్ల రమేష్, చట్టు యాకన్న, కిరణ్ చారి,ధరావత్ రవి, కూకట్ల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన
# ఘనత భారతీయ జనతా పార్టీది

బంజారా పాటకు గిరిజన సోదర సోదరి మనులతో ఆడి పాడిన అరుణమ్మ

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్ పట్టణంలోని స్థానిక కుంట్ల రాంరెడ్డి గార్డెన్ లో గిరిజన మోర్చా పార్లమెంట్ ఇంచార్జి దర్మేంద్ర నాయక్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ గిరిజన సమ్మేళనం నిర్వహించారు.ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి అభ్యర్థి డికె అరుణమ్మ, మాజీ మంత్రి వర్యులు అమర్ సింగ్ తిలావత్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్జాతీయ నాయకులు అజ్మీర్ బాబీ నాయక్,హాజరు కావడం జరిగింది. అరుణమ్మ మాట్లాడుతూ... ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి ని చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు.ప్రతి తాండాలో బిజెపి కి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టి ప్రతి గడపకు వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. సంత్ సేవలాల్ మహారాజ్ ఫొటోను ముఖ్యమంత్రికి ఇస్తే ఫొటోను పక్కకు పడేసి అవమానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

ఈ దేశానికి శ్రీరామ రక్ష ఉండాలంటే ఈ దేశానికి ప్రధాన మంత్రి మోదీ ఉండాలని అన్నారు.నరేంద్ర మోదీ అంటేనే మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు, దేశ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు.అలాగే అభ్యర్థి అరుణమ్మ బంజారా పాటకు గిరిజన సోదర సోదరి మనులతో కలిసి ఆడి పాడడం జరిగింది.ఇప్పటి వరకు గిరిజన బాషకు గుర్తింపు లేదు



అరుణమ్మని గెలిపిస్తే మంత్రి అవుతుంది మోదీతో మాట్లాడి మన బంజారా బాషను రాజ్యాంగంలో చేర్పించాల్సిన బాధ్యత అరుణమ్మ తీసుకుంటారుని కళ్యాణ్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ లోని అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున గిరిజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల పాటల సిడిని ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ
## నిజామాబాద్ అభ్యర్థి జీవన్ రెడ్డి, జువ్వాడి కృష్ణారావు, ముత్యాల సునీల్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థితాటిపర్తి జీవన్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గం మోర్తాడులో జరిగిన కార్యక్రమంలో ఎన్నికల కోసం పాటల సిడిని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు అంతకుముందు మాట్లాడిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ రానున్నట్లు తెలిపారుఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు స్థానం నుండి పోటీ చేస్తున్న సీనియర్ నాయకుడు తాటిపర్తి జీవన్ రెడ్డికి నిజామాబాద్ పార్లమెంటు స్థానం పరిధిలోని కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ నుండి అత్యధిక మెజారిటీ వస్తుందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు పేర్కొన్నారు ఈ సిడిని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావుల ఆధ్వర్యంలో రచయిత తెలుకంటి గంగాధర్ రచన గానం చేశారు ఈ ఆవిష్కరణ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఎల్లేటి



మహిపాల్ రెడ్డి ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడుబుస రాజేష్ అజయ్ బద్దం గౌతంరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జువ్వాడి నర్సింగరావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల:

కోరుట్ల పట్టణంలో మే 1న జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ వేదికను శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు ప్రభుత్వవిప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ కుమార్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు లతో కలిసి పరిశీలించారు పట్టణంలోని ప్రభుత్వ పశు వైద్య కళాశాల సమీపంలోని జాతీయ రహదారి పక్కన సభా వేదిక ఏర్పాటు చేయనున్నట్లు జువాడి నరసింగ రావు విలేకరులకు తెలిపారు మే 1న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉదయం 11 గంటలకు ఉంటుందని నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై ఈ సభను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడినర్సింగరావు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతోపాటు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల నాయకులు పట్టణ నాయకులు కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు మైనారిటీ సెల్ నాయకులు ఎస్ సి సెల్ నాయకులు తదితరులు ఉన్నారు



# పెరిగేఉష్ణోగ్రతలపట్లప్రజలుఅప్రమత్తంగాఉండాలి

-జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్,ప్రజలకుసూచన.

ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్

జిల్లా.కలెక్టరేట్,గద్వాలజిల్లాలో వచ్చే(5) రోజులు తీవ్రమైన వడగాలులతో పాటుఉష్ణోగ్రతలురికార్డు స్థాయిలో (45) డిగ్రీలకు చేరుకునేప్రమాదంఉన్నందున ప్రజలుఅ ప్రమత్తంగాఉండాలనిజోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం11.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటలలోపుఅవసరమైతేతప్పఎండలోబయ ౦టకు వెళ్ళరాదనీ కలెక్టర్ అన్నారు. అత్యవసరంగా వెళ్లాల్సి వస్తే తలకు టోపీలు, రుమాలు పెట్టుకోవాలని, గొడుగులుసైతంవినియోగించాలనీకలెక్టర్, తెలిపారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండారోజుకుకనీసం ప్రతిఒక్కరూ(ఐదు )లీటర్ల మంచినీటినితాగాలని కలెక్టర్ సూచించారు.

వేసవిలోఅత్యవసరం అయితేతప్పప్రయాణాలుచేయకూడదని,ఒ కవేళవెళ్లాల్సివచ్చిన, తెల్లవారు జామునబయలుదేరేలాప్రణాళికరూపొంది ౦చుకోవాలనీ కలెక్టర్ తెలిపారు.

నలుపు, ముదురురంగు, మందంగాఉండేదుస్తులు కాకుండా తెలుపు, లేత రంగు, వదులుగా ఉండే దుస్తులు ధరించాలనీ కలెక్టర్ అన్నారు. కాఫీలు,టీలను ఎక్కువ వేడిసమయంలోతాగరాదని మజ్జిగ,కొబ్బరిబోండాలుతాగడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని కలెక్టర్ తెలిపారు.

చిన్నారులుఎండలోఆడుకోవడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు వారిని కనిపెట్టుకొనిఉండాన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వారి శరీరాన్ని చల్లటి తడిగుడ్డతో శరీర ఉష్ణోగ్రత (101) డిగ్రీల కంటే తక్కువ స్థాయికి వచ్చేవరకు తుడుస్తూ ఉండాల నీ కలెక్టర్ ప్రజలకు తెలియజేశారు. వడదెబ్బకు గురైనవారిని చికిత్సనిమిత్తంసమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. వీరికిచికిత్సఅందించేందుకు అవసరమైనమందులుసిద్ధంగాఉంచుకోవా



లని,వైద్యఆరోగ్యశాఖ సిబ్బందిఅప్రమత్తంగా ఉండేలా అధికారులు తగుచర్యలుతీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు నీడ కల్పించడమే కాక తాగునీరు,ప్రథమచికిత్స కిట్లుఅందుబాటులో ఉండేలాసంబంధితఅధికారులుచొరవతీసు కోవాలని అన్నారు. వృద్ధులు ఎండతోఇబ్బందిపడకుండా నీడ పట్టునే ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ వివరించారు.

# ఢిల్లీలో మోడీ ఉండాలి భువనగిరిలో బూర నర్సయ్య గెలవాలి...









### నన్ను గెలిపించండి ఢిల్లీ నుండి స్కీములు తీసుకొస్తా
### చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం:
### భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం:**

బచ్చన్నపేట మండలంలోని లింగంపల్లి ,కొన్నే ,బచ్చన్నపేట మండల కేంద్రం, కట్కూరు గ్రామాలలో భువనగిరి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి, బూర నర్సయ్య గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పద్మశాలి ప్రజలను, గౌడ సంఘం నేతలను కలిసి వారి సమస్యలను తెలుసుకొని కేంద్రంలో అనేక సంక్షేమ పథకాలు ఉన్నాయని బిజెపి పార్టీ అభ్యర్థి అయిన నన్ను గెలిపిస్తే ఢిల్లీలో ఉండి స్కీములు, పథకాలు తీసుకొచ్చి ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. బచ్చన్నపేట మండల కేంద్రం మరియు లింగంపల్లి గ్రామంలో బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ చేనేత కుల వృత్తుల సమస్యలను అడిగి తెలుసుకుని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వారి అభివృద్ధి కోసం ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించడం జరిగింది.

పీఎం మిత్ర లాంటి ఎన్నో సామాజిక పెన్షన్ , భద్రత లాంటి పథకాలను వారికి రాకుండా అడ్డుకున్న ఘనత ఇక్కడి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు దక్కుతుందని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ 120 రోజుల పాలనలోని మొగ్గం గుంటలో చావు వార్తలు వినడం దురదృష్టకరం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చేనేత పాలసీని ప్రకటించి, చేనేత కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా విజయం సాధించిన తర్వాత ప్రధానంగా మీ సమస్యలపై ఢిల్లీలో మాట్లాడి కార్మికులను ఆదుకొని వారికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి, జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు, బెజడి బీరప్ప, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీను, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ తనిఖీల్లో రూ 4,83,900/-రూపాయలు సీజ్...

### గద్వాలజిల్లాఎస్పీరీతిరాజ్.
### ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

లోక్,సభఎన్నికలనేపథ్యంలో కోడ్ లోబాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్,అధికారులుచేపడుతున్నవాహనతనిఖీలలో 27 ఏప్రిల్ 2024 న రూ4,83,900/-రూపాయలనుపోలీస్అధికారులుసీజ్,చేసిజిల్లాఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీరితిరాజ్,మీడియాకుతెలిపారు.

మానవపాడు మండల కేంద్రములోనిర్వహించిన వాహన తనిఖీలో రూ 1,00,000/-రూపాయలు,ఐజపట్టణంలోమేడికొండఎక్స్,రోడ్డుదగ్గరనిర్వహించినవాహనతనిఖీలోరూ69,50 0/-రూపాయలు,ధరూర్ మండల%శీ% నర్సన్ దొడ్డి చౌరస్తాదగ్గర నిర్వహించిన వాహన తనిఖీలో రూ 60,000/- రూపాయలు, రాజోలి లోకల్లోచేపట్టినవాహన తనిఖీలో రూ102,000/- రూపాయలు, గద్వాల్ రూరల్ పరిధిలోని జమ్మి చెడ్ లో నిర్వహించిన వాహన తనిఖీలో రూ 52,400/- రూపాయలు , ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పుల్లూరు చెక్ పోస్ట్,దగ్గరచేపట్టినవాహనతనిఖీలోరూ100,000/- రూపాయలు మొత్తం రూ4,83,900/-రూపాయలను ఏలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి, జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్,అధికారులుఅప్పగించినట్లు జిల్లాఎస్పీ రితిరాజ్ తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన(50)వేలరూపాయలకొద్దీఎక్కువడబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన



రశీదులు,పత్రాలు వాటి వివరాలువెంటతీసుకెళ్లాలని జిల్లా ఎస్పీ రీతిరాజ్ పత్రికాప్రకటనలోతెలియజేశారు.

# మార్నింగ్ వాక్ లో ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

### ప్రజా గొంతుక వనపర్తి జిల్లా:

వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో బాల్ నగర్, ఇందిరా కాలనీ, గాంధీనగర్, శనివారం రెండవ రోజు మార్నింగ్ వాక్ లో ఇంటింటి ప్రచారం చేపట్టిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి మన పాలమూరు ముద్దుబిడ్డ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని ఇంటింటి ప్రచారం చేపట్టడం జరిగింది కాంగ్రెస్ అంటేనే ప్రజల వద్దకు పాలన ప్రజల ప్రభుత్వం ఈ ప్రజల ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు పెట్టిన ఢిల్లీ నుండి గల్లీ వరకు చేరాలంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం గత బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా రైతులకు రుణమాఫీ చేయలేదు అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేని ఇలాంటి ప్రభుత్వాలను నమ్మకండి అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని భారీ మెజార్టీతో గెలిపిస్తే మన రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతాడు కావున ప్రజలారా బిజెపి టిఆర్ఎస్ పార్టీమాయమాటలు నమ్మకండి పిలిస్తే పలికే నాయకుడు మన డాక్టర్ మల్లు రవి కి చేతు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

ఈ మార్నింగ్ వాక్ లో వనపర్తి పట్టణ అధ్యక్షులు వనపర్తి మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ నెంబర్స్ మాజీ కౌన్సిలర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ అన్ని వార్డుల



అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# పోలింగ్ కేంద్రాలు తనిఖీ...

### ప్రజా గొంతుక ఓదెల :

లోక్ సభ -2024 జనరల్ ఎలక్షన్స్ పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోగల ఓదెల మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి నియోజకవర్గ ఏ.ఆర్.ఓ /ఆర్.డి.ఓ. గంగయ్య పరిశీలించారు పలు సూచనలు తెలిపారు వీరి వెంట తహశీల్దార్ యాకన్న మరియు గిర్ధావర్లు రాజేందర్. నర్సింగం. తదితరులు పాల్గొన్నారు.




# బూరనర్సయ్యగౌడ్ ను అత్యదిక మెజారీటీతో గెలిపించుకుందాం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్:



భువనగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపి అభ్యర్జి బూర నర్సయ్యగౌడ్ బడుగు బలహీన వర్గాల పక్షాణ నిలిచే నాయకుడని చౌటుప్పల్ మండల బీజేపీ సినియర్ నాయకులు మాజీ సర్పంచ్ వరకాలమహేందర్ గౌడ్ అన్నారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన నాయకుడని,డాక్టర్ల జెఎసి పెట్టి తెలంగాణ మొత్తం బస్ యాత్ర ద్వార తెలంగాణ సమాజాన్ని చైతన్యం చేసిన గొప్ప నాయకుడని అన్నారు.వైద్యవృత్తిలో ఎంతో మందికి సహాయ సహకారాలు,అందిస్తూ మేలు చేసారని అన్నారు.ప్రతి నిత్యం ఏదో ఒక రూపంలో ప్రజా సేవచేస్తు ప్రజల మన్ననలు పొందారని,అటువంటి నాయకునికి ప్రతి ఒక్కరు ఆయనకు అండగా నిలవాలని అన్నారు.గతంలో ఎంపిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం నుండి నిదులు తీసుకువచ్చి అభివృద్ది చేసిన నాయకుడని అన్నారు.బీసీల పక్షాన నిలబడిన బీసీ నాయకుడిని గెలిపించుకోవడం ఎంతైనా అవసరమని బడుగు బలహీన వర్గాల నాయకుడు బూర నర్సయ్యగౌడ్ ను అత్యదిక మేజరిటీతో గెలిపించుకోవాలని,భువనగిరి కోటపైన బీజేపీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఏది ఏమైన భువనగిరి ఎంపిగా బూర నర్సయ్యగౌడ్ గెలవడం ఖాయమని అన్నారు.కేంద్రంలో ప్రదాన మంత్రి నరేంద్ర మోడి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగింది.అవి అన్నికూడ బడుగు బలహీన వర్గాల వారుకి ఎంతో ఉప యోగ పడుతున్నాయని అందుకనే మల్లి ఒకసారి కేంద్రం లో అదికారంలోకి రావాలంటే బూర నర్సయ్యగౌడ్ ను గెలిపించుకోవాలని అన్నారు.కమలం పూవు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు.

# అత్యధిక మెజార్టీతో కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకుంటాం



### ప్రచార సభకు కదిలిన పోచన్నపేట నాయకులు
### ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

అత్యధిక మెజార్టీతో చామల కిరణ్ కుమార్,రెడ్డినిగెలిపించుకుంటామని పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకిరెడ్డి శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన ప్రచార సభకు డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు పోచన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కదిలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా నిలబడిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ దే గెలుపు అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యారంగంలో అద్భుత ఫలితాలను సాధించిన ఏకైక కళాశాల విశ్వ వికాస్




### షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

జడ్చర్ల పట్టణంలో గత 25 సంవత్సరాలుగా రాష్ట్ర,జిల్లా స్థాయి ర్యాంకులను సాధిస్తున్న ఏకైక కళాశాల "విశ్వ వికాస్"ఎందరో మంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ ప్రముఖుల ప్రశంసలు అందుకుంటున్న కళాశాల విశ్వ వికాస్ కళాశాల 2024 ఇంటర్ ఫలితాలలో అన్ని గ్రూపులలో జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు. ఎంపీసీ సెకండ్ ఇయర్ లో పి,మాణిక్య,985.టౌన్ ఫస్ట్, పి చందన,984.టౌన్ సెకండ్.బైపీసీలో మహమ్మద్ సైఫ్,950. సిఇసి లో,వినయ్ రెడ్డి, టౌన్ ఫస్ట్,956.ఎంఈసిలో,గీతా చౌదరి,

టౌన్ ఫస్ట్,949. జడ్చర్ల పట్టణంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యజమాన్యం అభినందించడం జరిగింది సాధారణ విద్యార్థుల చేత అసాధారణమైనటువంటి ఫలితాలు సాధించినందుకు పలువురు విద్యావేత్తలు, పుర ప్రముఖులు విద్యార్థులను కళాశాల యజమాన్యాన్ని,అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు.

# నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి




### వనపర్తి పట్టణ కార్యదర్శి కడమంచి శివ
### ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి పట్టణంలోని. శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్లో. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి. పోతుగంటి భరత్ ప్రసాద్ కి మద్దతుగా ఎస్సీ సమ్మేళన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి . క్రాంతి కుమార్.ని. వనపర్తి పట్టణ కార్యదర్శి శివ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో. పట్టణ కార్యదర్శి కడమంచి శివ. చిన్న రాయుడు.ఎనిమిదో వార్డు. కార్యకర్తలు మహిళలు పాల్గొనడం జరిగింది

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం


### అందించి మన ధైర్యాన్ని నింపిన నాగపురి కిరణ్ కుమార్ గౌడ్



ప్రజా గొంతుక ప్రతినిధి/ జనగామ:

జనగామ జిల్లా నర్మెట్ట మండలం మచ్చుపహాడ్ గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ ఎంపిపి కుటుంబానికి 10,000 రూపాయల వ్యక్తిగతఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్..గౌడ్ ,జనగామ జిల్లా నర్మెట్ట మండలం మచ్చు పహాడ్ గ్రామ మాజీ ఎంపిపి కొంపెల్లి రమేష్ తండ్రిగారైన కొంపెల్లి మైసయ్య దురదృష్టవశాత్తు రోడ్డుప్రమాదంలో మరణించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నా గపురి కిరణ్ కుమార్ బాధిత గృహానికి వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి, కుటుంబ దీనస్థితిని చూసి చలించిపోయిన కిరణ్ కుమార్ 10,000 రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కొమురవెల్లి చైర్మన్, మాజీ సర్పంచ్ గొల్లపల్లి కుమారస్వామి, గ్రామశాఖ అధ్యక్షులు జెడల రమేష్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు చెవుల పర్శరాములు,మండల %టు% సెల్ అధ్యక్షులు నేనవత్ రాజ్ కుమార్, బుర్ర రాజు సోషల్ మీడియా మండల కన్వీనర్, సీనియర్నాయకులు ,సారబు మధు గుప్త,గొల్లపల్లి బాలచందర్, బైరగొని చంద్రయ్య,నాగపురి బాలరాజు, కొంపెల్లిరాజు, కొంపెల్లి మదు, లింగాలప్రశాంత్,గుండేటి ప్రసాద్, ఉదయ్, నరేందర్, ప్రవీణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన గత పాలకులు



### - రైతులకు 2 లక్షల ఋణమాఫీ అమలు చేసి తీరుతాం అంటున్న కాంగ్రెస్ నాయకులు

గొంతుక ప్రతినిధి/జనగామ:

పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా డీసీసీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి లు జనగామ చౌరస్తా లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు.అంతకు ముందు సాయంత్రం ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ నుండి జనగామ చౌరస్తా వరకు భారీ ర్యాలీ తో ప్రారంభమై చౌరస్తాలో కార్నర్ మీటింగ్ సభలో మాట్లాడారు.ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి,రాజగోపాల్ రెడ్డి,కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ దుర్మార్గమైన పరిపాలనకు ప్రజలు చరమ గీతం పాడారని,తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బగుపడిందని,బంగారు తెలంగాణా పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని అన్నారు.మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఏడు నుండి ఎనిమిది లక్షల కోట్ల అప్పు ల రాష్ట్రం గా మారడానికి గత బారాస ప్రభుత్వమే కారణం అన్నారు.సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మా ప్రభుత్వం ఆగస్ట్ 15వ తేదీన రైతు రుణమాఫీ చేస్తామని సిఎం చెప్పారని అది అమలు చేసి తీరుతామన్నారు.గత ప్రభుత్వ పాలనలో గ్రామ పంచాయతీకి రావలసిన నిధులను గత పాలకులు రాకుండా ఆలస్యం చేశారని,దాని ఫలితం కొంతమంది సర్పంచులపై పడి వారి ఆస్తులు అమ్ముకోవడం,మహిళా సర్పంచులు అయితే వారి పుస్తెలు కూడా తాకట్టు పెట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు.తాము వచ్చాక అన్ని సర్దుకొనేలా చేస్తున్నాని తెలిపారు.ఈ పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉత్సాహంతో ముందుకు సాగాలని కోరారు.జనగామ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కి అత్యధిక మెజార్టీ ఇస్తున్నారని,అదే మెజారిటీ ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇవ్వాలన్నారు.ఈ ఎన్నికల ప్రచార ర్యాలీలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,నాగపురి కిరణ్ కుమార్ గౌడ్,సిపిఐ రాష్ట్ర నాయకులు రాజారెడ్డి,ప్యాక్స్ ఛైర్మన్ మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగలు బాబోయ్ దొంగలు.

### ద్విచక్ర వాహనం తస్కరణ.
### షాద్ నగర్ లో దొంగల చేతివాటం
### పార్కింగ్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాన్ని దొంగిలించిన వైనం
### సాయి కృష్ణ షోరూం వద్ద సంఘటన

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

చాలా రోజుల తర్వాత పట్టణంలో మళ్ళీ బైక్ దొంగలు చెలరేగారు.ఆలస్యంగా వచ్చిన లేటెస్ట్ న్యూస్..బైక్ యజమాని గణేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం...బుధవారం రోజున సాయి కృష్ణ బైక్ షోరూం దగ్గర్ లో మురళి ఎలక్ట్రిషన్ షాప్ఎదురుగా రాత్రి 9 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనం పల్సర్ ని (టిఎస్ 07 హెచ్ జెడ్ 9833) పార్కింగ్ చేసిన వ్యక్తి,హాస్టల్ కి వెళ్లి ఉదయం వచ్చేసరికి వాహనం కనిపించకపోవడంతో లబోదిబోమంటూ అందుబాటులో ఉన్న సిసి ఫుటేజ్ ను పరిశీలించగా,తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో వాహనాన్ని దొంగిలించినట్లుగా గుర్తించారు.ఈ



విషయాన్ని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు తక్షణమే స్పందించి రంగంలోకి దిగారు.

## దివ్యాంగులు వయో వృద్ధులు ఓటు హక్కు తప్పక వినియోగించుకో వాలి





ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి
ఓటు హక్కు వినియోగించుకొని యువతకు ప్రేరణగా నిలవాలి.
ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 27 : దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కును తప్పక వినియో గించు కోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో పార్ల మెంట్ లోక్ సభ ఎన్నికలు 2024 స్వీప్ కార్యక్రమములో భాగంగా దివ్యాంగులు, వయో వృద్ధులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అనునది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యమని, ఓటు హక్కు మన ప్రాథమిక బాధ్యత విధి అని , రానున్న ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి అంటే ఓటు వేయడం అత్యంత ముఖ్య మని, ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడే ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా స్వామ్య దేశాలలో మన దేశం ఒకటని, ఓటును వినియో గించుకోవడం ద్వారానే ప్రజా ప్రభుత్వంలో ప్రజలు భాగ స్వాములు అవుతారని, 100% పోలింగ్ జరిగినప్పుడే అది నిజమైన ప్రజాస్వా మ్యంగా పేర్కొనడం జరుగు తుందని, ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా పిడబ్ల్యుడి ఓటర్లు మహిళల కు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

దివ్యాంగులు, వయోవృద్ధులు, 85 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించు కునే వీలు హోం ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించిందని తెలిపారు. జిల్లాలో 12 డి ద్వారా దరఖాస్తు చేసు కున్న ఓటరు తప్పక ఓటు హక్కు వినియో గించుకునేలా అన్ని సదుపా యాలు కల్పించాలని అధికా రులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని తద్వారా మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వయోవృద్ధులు, వికలాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించు కోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పి డ బ్లూ డి ఎస్ నోడల్ అధికారిని, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణ లత లెనినా, స్వీప్ నోడల్ అధికారి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, సిడి పి ఓ మల్లీశ్వరి, స్వాతి, సీనియర్ సిటిజన్స్, దివ్యా%శీ%గులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం: మంత్రి సీతక్క




బెజ్జూర్, ఏప్రిల్ 27 :
6 గ్యారెంటీలు అమలు చేసి తీరుతామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బెజ్జూరు మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్య పూర్తిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతుబంధు పూర్తిస్థాయిలో అమలు చేస్తామని, ఎన్నికల కోడ్ ఉన్నందున పలు అభివృద్ధి పథకాలు అమలు కావడం లేదన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గత కాంగ్రెస్ హయాంలో పనులు ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. బీజేపీ మతాల పేరుతో రాజకీయం చేస్తుందని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను ప్రతి ఇంటికి అందేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సుగుణ ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చిందని, ఆదివాసి గిరిజన బిడ్డను తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ%ో% ఆదివాసి పేదలకు పెళ్లిళ్లు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, ఎంపీ అభ్యర్థి సుగుణకు ఓటు వేసి గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

%ఎంపీ అభ్యర్థి సుగుణ మాట్లాడుతూ%ో% ప్రజా సేవ చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని మీ ముందుకు వచ్చానని, మీరు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రావి శ్రీనివాస్, గణపతి, ఓం ప్రకాష్, సిడం సకారం, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.